# కర్నూలు | నంద్యాల
# వార్త

11 సెప్టెంబర్ 2022 ఆదివారం పేజీలు 4


## అత్మహత్యలే శరణ్యం కాదు : జిల్లా ఎస్పీ


ఆత్మహత్యల నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జీవితంలో వచ్చే సమస్యల పరిష్కారానికి అత్మహత్యలే శరణ్యం కాదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. జీవితంలో వచ్చే సమస్యలకు ఎదురొడ్డి పరిష్కరించుకోవాలే తప్పా ఆత్మహత్యలను ఎన్నుకొని నిండైన తమజీవితాలను మధ్యంతరంగా ముగించుకోవద్దని హితువుపలికారు. శనివారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం ఎపీ డిజిపి రాజేంద్రనాథ్ అదేశాల మేరకు జిల్లా ఎస్పీ అధ్వర ్యంలో ఇండియన్ సైకాలజిస్టు సొసైటి డాక్టర్స్, శాంతిరాం అసుపత్రి సిబ్బంది, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, గ్రామవార్డు మహిళా పోలీసులతో కలిసి ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ముందుగా మున్సిపల్ అఫీసు నుంచి పద్మావతీనగర్, శ్రీనివాససెంటర్, సంజీవనగర్‌మీదుగా ర్యాలీ సాగింది. ర్యాలీలో ఆత ్మహత్యలు వద్దు మరణమే శరణ్యం కాదు ఆత్మహత్యల నివారణకు ప్రతిఒక్కరు తోడ్పాడాలంటూర్యాలీ సాగింది.ఎస్పీ మాట్లాడుతూ నేటిఅధునిక హైటెక్ ప్రపంచంలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న తరుణంలో ఏదో వత్తిడికారణంగా ఏటా 7 లక్షల మంది బలవర్మణానికి గురవుతున్నారని వీరిలో అధికశాతం యువతీ యువకులు ఉండడం గమనార్హం అన్నారు. ముందు తరాల వారిని చూస్తే ఆ కుటుంబలో పెద్దలతో ఉమ్మడి కుటుంబాలు వుండేవి సమస్య వస్తే ఆఇంటి పెద్దలు ధైర్యంచెప్పి సమస్యకు పరిష్కారం చూపేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తిగత అర్థికస్వేచ్ఛకోసం ఉమ్మడి కుటుంబాల నుంచి బయటకు వచ్చిన చిన్నకుంటుంబాలుగా మారి సమస్యల పరిష్కారం కాక కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా పురుషులు అధికశాతం సమస్యలను చాలెంజ్‌తీసుకొని పరిష్కారమే ద్యేయంగా జీవించాలని సూచించారు. మహిళలకు ఏ సమస్య వచ్చిన దిశయాప్‌ను ప్రభుత్వం ప్రవేశపె ట్టింది. సమస్యలు తీర్చుడానికి ఎల్లప్పుడు నంద్యాల పోలీస్ డిపార్టుమెంట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌బి సిఐ ప్రభాకర్‌రెడ్డి, త్రీటౌన్ సిఐ పులిశేఖర్, వాక మురళీ మోహన్‌రావు, ఇస్మాయిల్, పాణ్యం సిఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్‌ఐలు హరి ప్రసాద్, మల్లిఖార్జున గంగయ్యయాదవ్, సిబ్బంది శాంతిరాం మెడికల్‌కళాశాల200మందిసిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమఠంలో సీమోల్లంఘన వేడుకలు

**- పీఠాధిపతికి తులాభారం**
**- ఛాతుర్మాస దీక్షలు విరమించిన పీఠాధిపతి**



**మంత్రాలయం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సీమోల్లంఘన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.పీఠాధిపతి పదవ ఛాతుర్మాస సమారూప(దీక్షల విరమణ) సందర్భంగా శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ బ్రహ్మకరార్చిత మూలరాముల వారికి విశేష పూజలు చేశారు.వివిధ రకాల పూజలు నిర్వహించి ఛాతుర్మాస దీక్షలు విరమించారు.సీమోల్లంఘనం కార్యక్రమంలో భాగంగా పీఠాధిపతి శ్రీ కొండాపురం ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులను అశేష భక్తులమధ్య కొండాపురం ఆంజనేయ స్వామి సన్నిధానం నుండి శ్రీమఠం వరకు ప్రత్యేక రథంలో ఊరేగించారు.అనంతరం శ్రీమఠంలో పీఠాధిపతికి తులాభారం నిర్వహించారు.




**కల్లూరు మండల పరిధిలోని గ్రామంలో సమీపంలో గల సొదామిని వెంకటేశ్వర రైస్ మిల్ వద్ద 250 క్వింటాళ్ల రేషన్ పాలిష్ పట్టబడిన బియ్యాన్ని సీజ్ చేసినట్లు కల్లూరు మండలం తాసిల్దార్ రమేష్ బాబు ఉలిందకోండ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.వారు తెలిపిన వివరాల మేరక చౌక దుకాణంలో వేసే రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లులో చేసి సోనమసురుగా తయారుచేసి కేరళ రాష్ట్రానికి తరలించుటకు నిందితులు సిద్ధం చేస్తుండగా పట్టుకున్నట్లు వారు తెలిపారు.రెండు ఆటోలు రెండు టాటా ఏసిలు ఒక డిఎంసి 12 టైర్ల లారీ సీజ్ చేసినట్లు తెలిపారు.ప్రధాన నిందితులుగా రైస్ మిల్ ఓనర్ నాగేశ్వరరావు రైస్ మిల్ సూపర్వైజర్ వాహనాల డ్రైవర్స్‌ల మీద ఉలిందకోండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.జాయింట్ కలెక్టర్ నిత్యవసర వస్తువులు చట్టం 1955 సెక్షన్ 6ఏ నివేదిక సమర్పించి తదుపరి చర్యలు తీసుకోబడతాయని వారు తెలియజేశారు. కల్లూరు,సెప్టెంబర్,10,ప్రభాతవార్త**

## 'కోటపాడులో ఘనంగా ముగిసిన జ్యోతి ఉత్సవాలు ..'

గ్రామంలో ఊరేగుతున్న జ్యోతులు

**కోటపాడు(కొలిమిగుండ్ల), సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని కోటపాడు గ్రామంలో చౌడేశ్వరి మీత జ్యోతి ఉత్స వాలు శనివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన జ్యోతులను తోగట వీరుల నృత్య ప్రదర్శనలతో గ్రామ పుర వీధుల గుండా గ్రామోత్స వం నిర్వహించారు. చౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక బోనాలు, చీర, సారె సమర్పించి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, మీర్జాపురం బాలహుశేనినాయుడు, కోటపాడు సర్పంచ్ సుంకమ్మ, ఈశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకో న్యాయం..ధనికులకో న్యాయమా..

**:-ప్రభుత్వ స్థలంలో గృహాలు నిర్మించుకున్న బడాబాబులు**
**:-వాటివైపు కన్నెత్తి చూడని అధికారులు**
**:-పేదల దుకాణాలను తొలగించిన అధికారులు**
**:-అందరికీ ఒకే న్యాయం ఉండాలంటున్న ప్రజలు**


ప్రభుత్వ స్థలంలో గృహం నిర్మించిన దృశ్యం

**మంత్రాలయం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సం.లు దాటినా నేటికీ పేదలు పేదలుగానే ఉంటున్నారు.ధనికులు మరింత ధనికులు అవుతున్నారు.సమాజంలో నేటికీ ధనికులకే న్యాయం జరుగుతుంది తప్ప పేదలకు న్యాయం జరగడం లేదు.ఇటువంటి సంఘటనే మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన సం.నం 73-3లో సుమారు 0.83 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది.అందులో నేటివరకు కొంతమంది దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు.మరి కొంతమంది ఏకంగా అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా గృహాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు.అయితే ప్రభుత్వ నూతనంగా గత కొన్ని రోజుల క్రితం గ్రామానికి సచివాలయం,రైతుభరోసా కేంద్రాలు నిర్మించడానికి నిధులు విడుదల చేసింది.ప్రభుత్వ భవనాలు నిర్మించాలని రోడ్డు పక్కనున్న దకాణాదారులకు అధికారులుస్థలం ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు.అయితే దుకాణాదారులు వినకపోగా శనివారం పోలీసుల సహాయంతో జెసిబితో ఈ దుకాణాలను బలవంతంగా తొలగించారు. ఇందులో ఎమ్మిగనూరు రోడ్డు,ఇబ్రహీంపురం రోడ్డులో ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డులో ఉన్న దుకాణాలను కూడా తొలగించారు.ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు పది సెంట్ల స్థలం అవసరం కాగా మిగిలిన 0.73 సెంట్ల స్థలంలో ఆక్రమణ దారులు దర్జాగా గృహాలు నిర్మించుకొని కాలం గడుపుతున్నారు.పేదవారు దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తుంటే కనికరం లేకుండా బలవంతంగా దుకాణాలను తొలగించి మాకు ఉపాధి లేకుండా చేశారని దుకాణాదారులు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ధనికులు మాత్రం ఇదే స్థలంలో గృహాలు నిర్మించుకుంటే వారి ఇంటివైపు అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడలేదని వెల్లడించారు.ప్రభుత్వ అధికారులు న్యాయం అందరికీ ఒకే విధంగా చేయాలని పేదలకో నాయ్యం,ధనికులకో న్యాయమా అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ధనికుల వద్ద మామూళ్ళు తీసుకొని వారిని వదిలేశారా లేక రాజకీయ ఒతిళ్ళకు తలొగ్గి వారిని పట్టించుకోలేదా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏదిఏమైనా ధనికులకే న్యాయం జరుగుతుంది తప్ప పేదలకు న్యాయం జరగదని మరోసారి రుజువయ్యింది.ఈవిషయంపై ప్రభాతవార్త తహశిల్దార్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ప్రస్తుతం ప్రభుత్వ భవనాల నిర్మాణానికి పది సెంట్ల స్థలం అవసరమయ్యిందని,మరోసారి గ్రామానికి ప్రభుత్వ భవనాలు మంజూరైతే తప్పకుండా ఆక్రమణకు గురయిన ప్రభుత్వ స్థలం ఖాళీ చేయించి ఆ స్థలంలో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తామని తెలిపారు.

## శ్రీశైలం జలశయంన పరవళ్లు త్రొక్కుతున్న కృష్ణమ్మ


1-10 గేట్లతో శ్రీశైలం డ్యాం

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్10,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు బారిగా వరద నీరు వచ్చిచేరడంతో కృష్ణమ్మ పరవళ్ల త్రోకు ్కతుంది.క్రస్టిగేట్ల నుండి గంగమ్మ జాలువారుతూ పరుగుపరుగున సాగిపోతుంది నాగార్జునుడి చెంతకు.వాగులను,వంకలను సైతం ఒకటిగా కలుపుకుంటూ జలసవ్వడితో ముందుకు దూసుకుపోతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు అత్యదిక క్యూసెక్కుల నీటిని అంచన వేస్తు శ్రీశైలం రిజర్వయర్‌కు ఉన్నా 12 గేట్లలో 10 గేట్లను 15 అడుగుల ఎత్తు మేరకు పెంచి దిగువ సాగర్‌కు కేవలం సి ప్లేవే గుండా 3,76,170 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.కాగా పరుగులిడుతున్న కృష్ణమ ్మ తమ వంపుసోంపులను పరిచయం చేసుకుంటూ సందర్శకులను అకట్టుకుంటుంది.అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.కాగా జలశయం వరద నీటితో తొనికిసులాడుతుంది.ఈ నేపద్యాంలోన శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 1,45,592 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 26,832 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 89,408 క్యూసెక్కుల నీరు,మొత్తం 2,61,832 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ శనివారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.4759 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,231 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

## మా కాలనీకి సిసిరోడ్డును వేయండి..మహాప్రభో..

**:- ఇంట్లో నుంచి కాలు తీస్తే బురదలోనే**
**:- చినుకుపడితే చిత్తడే చిత్తడి**


ఇప్పటికైనా అధికారులు స్పందించి బిసి కాలనీకి సిసి రోడ్డును వేయించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

**తుగ్గలి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి లోని బిసి కాలనీకి సిసిరోడ్లను వేయండి..మహాప్రభో..అంటూ బిసి కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు. వర్షం పడితే ఏదైనా పనుండి ఇంట్లో నుంచి కాలు తీసి బయట పెట్టాల్సిన పరిస్థితి వస్తే బురదలోన పెట్టాల్సిందే అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ బిసి కాలనీకి వెళ్లే దారిలో శ్రీరాముల దేవాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు 200పైగా కుటుంబాలు బిసి కాలనీలో నివాసం ఉంటున్నారన్నారు. కొద్దిపాటి చినుకులు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మారి ఆ మార్గం గుండ నడవాలంటే ముసలి ముతక వాళ్ల ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని నడవాల్సిందేనని వాపోతున్నారు. బిసి కాలనీకి వెళ్లే రోడ్డు బురదమయంగా మారి భక్తులు గుడికి,రోగులు ఆసుపత్రికి వెళ్లే సమయంలో బైక్‌లపై వెళ్లేవారు,కాలినడకన వెళ్లేవాళ్లు కిందపడి ఎంతోమంది గాయాలపాలవుతున్నారని బిసి కాలనీవాసులు వాపోతున్నారు. దశాబ్దాల కాలం దాటినా పాలకులు మారిన బిసి కాలనీ రోడ్ల పరిస్థితి నేటికీ మారలేదని బిసి కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన ఈ ప్రభుత్వమైన బిసి కాలనీకి సిసిరోడ్డు వేస్తుందేమోనని ఆశపడిన తమకు నిరాశే ఎదురవుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియా చేష్టలు మానండి..! : సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**:- కట్టుకథలు అల్లితే కబడ్దార్ అంతుతేలుస్తాం.. :- రిక్వెస్ట్‌కి దిగివస్తే సరి లేకపోతే మేమే దించుతాం.. :- పశ్చిమ ప్రాంత ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ వేదికలో వైసిపి నాయకులపై, తెదేపా అసమ్మతి వర్గంపై మండిపడ్డ తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు**


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**ఆదోని,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** గత రెండ్రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా వైసిపి నాయకులు,కార్యకర్తలు (తెదేపాలో మీనాక్షి ముసలం)అని అనవసర ఆరోపణలు చేస్తున్నారు మీ సోషల్ మీడియా చేష్టలు మానండి తిక్కతిక్క చేస్తే తాటతీస్తాం..తెదేపా టికెట్ దక్కేది నాయుడికే అంటూ తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఘాటుగా వ్యాఖ్యానించారు. శనివారం తెదేపా కార్యాలయంలో పశ్చిమ ప్రాంత ఎమ్మెల్సీ అభ్యర్థి బి రామగోపాల్‌రెడ్డిని తెదేపా అధినాయకుడు చంద్రబాబు నిర్ణయించారు. ఈ సందర్భంగా పట్టభద్రులకు ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమం ఆదోని తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆద్వర్యంలో నిర్వహించారు. ముందుగా తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ సోదరులు కొంతమంది దూరంగా ఉన్నారు..ఎందుకో తెలీదు..నేను మీకు ఎంత చేసానో..మీ అంతరాత్మకే వదిలేస్తున్నాను..అందరు కలిసి పనిచేద్దాం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేద్దామని,టికెట్ నాకు వస్తే నేను బరిలో దిగుతా..మీకు వస్తే మీకు మద్దతిస్తాను..కానీ నా కొడుకుకు అధిష్టానం టికెట్ ఇస్తానంటే మాత్రం నేను ఒప్పుకోను వారసత్వ రాజకీయాలను ప్రోత్స హించనని తెలిపారు. మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసె క్రిష్ణమ్మ మాట్లాడుతూ రాక్షసపాలన అంటే ఏంటో అనుకున్నాం ఇప్పుడు వైసిపి ప్రభుత్వం చేస్తున్న కబ్జాలు,దౌర్జన్యాలు చూస్తుంటే తెలుస్తుందన్నారు. భూవివాదాలకు పెట్టింది పేరుగా తయారైందన్నారు. మన బుద్దారెడ్డి స్థలం కూడ కబ్జా చేశారని ఇదేనా మీ పాలన అన్నారు. చంద్రబాబు నిర్మాణాలు జరిపితే వైసిపి కూల్చుకుంటూ, కబ్జాలు చేసుకుంటూ వస్తుందని పెదవి విరిచారు. జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తెదేపా కుటుంబం కట్టుబడి ఉండాలన్నారు. అంతేకాని తలోకదారి చూసుకుంటాము, దుష్టశక్తులుగా ఉంటూ,కో వర్టులుగా ఉంటామంటే తోకలు కత్తిరించి కూర్చోబెడతామాం తమాషాలు చేసు ్తన్నారా..నేను వస్తే కూడ మీరు రారా.. చూస్తున్నా..రిక్వెస్టుగా చెపుతున్నాం వారం గడువు ఇస్తున్నాం..అందరు కలిసిమెలసి ఉంటే సరి లేకపోతే మేము దించుతామని అసమ్మతి వర్గంపై ఘాటుగా వ్యాఖ్యానించారు. పశ్చిమ ప్రాంత ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2019అక్టోబరు 31వ తేదీ కన్నా ముందు డిగ్రీ/డిప్లమా పాసైన యువకులు,వృద్ధులైనా ఏ ఒక్కరైనా సరే ఈ ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని ఇందుకు గాను అక్టోబరు 1 నుంచి నవంబరు 7వరకు నమోదు చేసుకోవడానికి గడువు ఉంటుందని ప్రతిఒక్క పట్టభద్రుల ఓటు నమోదు చేసుకుని,చేయించి మార్చి నెలలో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి పశ్చిమ ప్రాంత అభివృద్ధి దిశగా అభివృద్ధి చేయడానికి పాలుపంచుకోవాలని కోరారు. ఈ విజయం మనం వరించుకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు మనదే అని కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి,తెదేపా కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి బుద్దారెడ్డి,మైనార్టీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ అప్సర్‌భాషా,తెదేపా సీనియర్ నాయకులు సత్యం,రా

## పాఠశాలను ఇల్లుగా మార్చిన ఓ వైసీపీ నేత



అప్పుడు ఇప్పుడు పాఠశాల భవనం

**నంద్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పిల్లలు విద్యాబుద్దులు నేర్చుకోవాల్సిన పాఠశాలను ఓ అధికార పార్టీ నేత ఏకంగా తన ఇంటిగా మార్చుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల జిల్లా పాణ్యం పట్టణంలోని ఇందిరానగర్‌లో మూతపడిన పాఠశాల భవనాన్ని వైకాపా నేత అక్రమించి ఇంటిగా మార్చుకున్నట్లు ఫిర్యాదులు అందాయి. వివరాల మేరకు 2013 జూన్‌లో రాజీవ్ విద్యామిషన్ నిధుల కింద రూ.5.30 లక్షలతో పాఠశాలను ప్రభుత్వం నిర్మించింది. ఒకప్పుడు ఆ పాఠశాల విద్యార్థులతో కళకళలాడేది రాను రాను ఆ పాఠశాల విద్యార్థుల సంఖ్య క్రమేసి తగ్గుతుండడంతో అక్కడున్న విద్యార్థులను వేరేపాఠశాలకు మార్చారు. గత ఐదు సంవత ్సరాల క్రితం ఈపాఠశాలను తాత్కాలికంగా మూసివేశారు. అప్పటి నుంచి ఆ పాఠశాలపై స్థానిక వైసీపీ నేత దృష్టిపడింది. పాఠశాల శిలాఫలకం బోర్డు తొలగించుకొని తన ఇంటిగా మార్చుకొని రెండు పడకగదులు, వంటగది, హాలు బయట బాత్‌రూంలు, మెట్లు నిర్మించారు. ఈవిషయం స్థానిక అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ గిరిజన పాఠశాలకు సంబంధించిన విషయంపై గిరిజనుల పాఠశాల అక్రమణకు గురికావడంతో స్థానిక ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని దృష్టికి తీసుకెళ్లగా శనివారం సెలవుదినమైనప్పటికి జిల్లా విద్యాశాఖాధికారి అనురాధను విచారణకు పంపారు. డిఇఒ పాఠశాల భవనాని ్న పరిశీలించి నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఇందులో పాఠశాలను కొంతమంది గిరిజనులు చదువుపూర్తి అయిన వారికోసం కుట్లు, అల్లికలు వంటి నేర్పించడానికి ఒకేషనల్ సెంటర్‌గా ఈభవనాన్ని ఉంచుకున్నామని తెలిపారు. అయితే జిల్లా విద్యాశాఖాధికారి మీవరకు మీరు ఈభవనాన్ని ఇలా వాడరాదని ఇది ప్రభుత్వ భవనమని ఉన్నతాధికారులతో అనుమతి తీసకొని ఈభవనాన్ని వాడుకోవాలని ఇలా చేయడం తప్పని ఆభవనాన్ని స్వాధీనం చేసుకొని తాళం వేశామని డిఇఒ తెలిపారు.

## శ్రీమఠంలో సీమోల్లంఘన వేడుకలు



**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ వేడుకల్లో ఏపి నుండే కాక కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు,తెలంగాణ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్లు ఎస్కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిధులు ఇవ్వడం లేదని ఆలూరు మహిళా సర్పంచ్ నిరసన



**ఆలూరు, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీకి నిధులు ఇవ్వడం లేదని సర్పంచ్ అరుణదేవి నిరసన వ్యక్తం చేశారు. శనివారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన నిధులు లేకపోవడంతో రోడ్డుపై చెత్త ఊడుస్తూ నిరసన వ్యక్తం చేసింది. ఎన్నికల ముందు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చామని అయితే గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామప్రజలకు ఏమీ చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ అరుణదేవి కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా కిషోర్ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి పెద్దపీఠ వేసిన ముఖ్యమంత్రి జగన్

**ఆలూరు,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేశారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈఎస్ఐ డిపార్ట్‌మెంట్ నందు పలువురి డాక్టర్లకు పదోన్నతులు కల్పించిన సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాంను మర్యాదపూర్వకంగా పదోన్నతి పొందిన వైద్యులు పద్మావతి(తిరుపతి),సుబ్బా రెడ్డి(ఆదోని),కిరణ్ (విజయవాడ),షేరిన్ బాబు(ఎమ్మిగనూరు),శ్రీనివాసులు(మదనపల్లి) కలిసి మంత్రికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలోని నిరుపేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజురీయింబర్స్‌మెంట్,108 తదితర పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అడుగుజాడల్లో తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి పెద్దపీఠ వేస్తున్నారన్నారు. వైద్యులు కూడ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి ఆదేశించారు.



మంత్రి జయరాంను మర్యాదపూర్వకంగా కలిసిన పదోన్నతి పొందిన ఈఎస్ఐ వైద్యులు

# గిరిజన కుటుంబాలను కాపాడండి



గిరిజన కుటుంబాలతో చర్చిస్తున్న సిపిఐ నాయకులు

**మహానంది, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మహానంది మండలం అబ్బిపురం గ్రామంలో ప్రభుత్వ భూముల్లో సిపిఐ అధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి 42 గిరిజన కుటుంబాలకు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని 15 సంవత్సరాలైన ఏ ఒక్క అధికారి కూడ నేటి వరకు సందర్శించకపోవడం విచారకరమని సిపిఐ నాయకులు అందోళన చేశారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్రసభ్యులు కె రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్ అధ్వర్యంలో శనివారం గిరిజన కుటుంబాల స్థితిగతులను జీవన శైలీని పరిశీలించారు. అబ్బిపురం గిరిజన కాలనీని ఐటిడిఎలో చేర్పించి మౌలిక వసతులు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఉద్యమాలు చేపడుతుందని పేర్కొన్నారు. సమస్యలు పరిస్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, నిరసనలు చేపడతామన్నారు. గిరిజనులు నివసించే ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, విద్య, వైద్య సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుంకయ్య, ప్రసాద్, బాస్కర్, ధనుంజయ, నాగరాముడు, రఘురామమూర్తి, శ్రీనివాసులు, మోట రాముడు, సామేలు, బాష, పులిశేఖర్, ప్రభాకర్‌తో పాటు మహానంది మండల కార్యదర్శి సహాయకార్యదర్శి వీరప్ప, వెంకటేశ్వర్లు, మహేశ్వరమ్మ, హరిబాబు, లక్ష్మీదేవి, పెద్దమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ఆస్పరి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపి మద్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు ఉరుకుందమ్మ,సిఐటియు జిల్లా నాయకులు హనుమంతులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలోని జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లో మద్యాహ్న భోజన కార్మికుల సమావేశం సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మద్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇచ్చి గుర్తింపు కార్డులు అందచేయాలన్నారు. రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని,ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలని,రాజకీయ పార్టీల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దశలవారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగస్వామి,బాలకృష్ణ,చిగిలి రంగస్వామి,మద్యాహ్న భోజన కార్మిక సంఘం కార్మికులు సుశీల,సులోచన, మానందమ్మ, అంజినమ్మ,లక్ష్మి,నింగమ్మ,ఈరమ్మ,నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాంసాహారం తినేవారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్స్



**ఆదోని,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** మాంసాహారం తినే ప్రజలతో పట్టణంలోని తులజాభవన్,ఉషా రెస్టారెంట్ హోటల్స్ చెలగాటమాడుతున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,తిప్పన్న,పట్టణ నాయకులు వెంకటేష్‌లు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ నాన్‌వెజ్ హోటళ్లలో మాంసాన్ని ఎక్కువరోజులు ఫ్రిజ్‌లలో ఉంచడం,శుభ్రత లేకపోవడం,నాణ్యత లేకపోవడం,దుర్వాసన వెద్దజల్లడంతో మున్సిపల్ కమీషనర్,అధికారులు గత మూడురోజుల క్రితం దాడులు నిర్వహించి జరిమానాలు విధించారన్నారు. అలాగే మాంసాన్ని అధికారులు తీసుకెళ్లి కాల్చేశారని తెలిపారు. హోటళ్లలో ఈ విధంగా కలుషిత ఆహారాన్ని వడ్డిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై అధికారులు జరిమానాలతో సరిపెట్టకుండ అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కూడ లేకపోవడంతో వారు వడ్డించిన భోజనమే మంచి భోజనంగా భావిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి కలుషిత ఆహారం వడ్డిస్తున్న హోటల్స్‌పై ప్రత్యేకమైన దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఏఐఎస్‌ఎఫ్ నేతలు



హాస్టల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బాలికల హాస్టల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు,బనగానపల్లె నియోజకవర్గ కార్యదర్శి పవన్‌కళ్యాణ్‌లు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో 2018 మెనూను తక్షణమే రద్దుచేసి 2020 మెనూను ప్రారంభించాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలని,హాస్టళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,సాంఘిక సంక్షేమ హాస్టళ్లను నాడు-నేడు కింద అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్ వార్డెన్లు సక్రమంగా విధులు నిర్వహించి నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అజయ్,సాగర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కృషి వెలకట్టలేనిది
### సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్



**కల్లూరు,సెప్టెంబర్,10,ప్రభాతవార్త :-** 50 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహాకారం వెల కట్టలేనిదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్ వ్యాఖ్యానించారు.శనివారం కళాశాల క్రీడా మైదానంలో రాయలసీమ జోన్ 4 ప్రభుత్వం డిగ్రీ కళాశాలల అటానమాస్ వాలీబాల్ కబడ్డి పోటీలను జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ జిల్లా కబడ్డి సంఘం కార్యదర్శి రాజశేఖర్ జిల్లా వాలిబాల్ సంఘం కార్యదర్శి షరిఫ్ అథ్లేటిక్ అసోసియేషన్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డితో కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1971లోప్రారంభమైన కళాశాలలో 71 మంది పూర్వ విద్యార్థులు ఐఎస్లుగా ఉన్నారని వారితో పాటు సిల్వర్ జూబ్లీ అల్యూమినియం అసోసియేషన్ ఆర్థిక సహకారంతో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ద్వారా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.పూర్వ విద్యార్థుల సమన్వయంతో కళాశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.క్రీడాకారులు పోటీలలో స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు.

## '14న ఉచిత గుండె వైద్య శిభిరం ..'



**చింతలాయపల్లె(కొలిమిగుండ్ల), సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో శ్రీ కాశిరెడ్డి నాయన గోసంరక్షణ శాల, చింతలాయపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈనెల-14వ తేదీన ఉచిత గుండె వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి శనివారం తెలిపారు. అనంతపురం పట్టణానికి చెందిన కిమ్స్-సవేరా ఆసుపత్రి వైద్యులు ఈ శిభిరంలో పాల్గొని పరిక్షలు నిర్వహిస్తారని పెర్కొన్నారు.గుండె నొప్పి, చాతినొప్పి, బిపి, ధడ, చెమటలు పట్టడం వంటి లక్షణాలు వున్న వారు ఈ వైద్య శిభిరాన్ని సంప్రదించి పరిక్షలు నిర్వహించుకోవాలని కోరారు. బిపి, ఇసిజి, జిఆర్‌బిఎస్, 2డి ఎకో పరిక్షలు నిర్వహిస్తారని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబటి గుర్విరెడ్డి కోరారు.

## పైపులైన్ బ్రేక్‌డౌన్ ఈప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేత



**నంద్యాల విద్య, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ పరిధిలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద 12వ ఎసి పైపులైన్ బ్రేక్‌డౌన్ అయింది. ఈబ్రెక్‌డౌన్‌ఎఫెక్టు కారణంగా ఈ క్రిందిఏరియాలకునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లుఅధికారలుఓ ప్రకటన జారిచేశారు. సాధిక్ నగర్, నర్సుక్వార్టర్స్, సాయిబాబానగర్ గేట్, బర్మాశాల, కెబిఎస్ కాలనీ, ఆర్ఎస్ రోడ్డు, గ్రీన్‌సిటి, పక్కీర్‌పేట, భగత్‌సింగ్ కాలనీ, దర్గా ఏరియా, టివి టవర్, గుడ్ డే స్కూల్ ఏరియా, కుబ్రా మసీదు ఏరియా, విద్యానగర్, శ్రమదానం వంతెన, దేవనగర్ ఏడు వీధులు, బాబుల్‌రెడ్డినగర్ వెనుకవైపు, సుదాకర్‌చర్చి వెనుకవైపు, విసీ కాలనీ 6 విధుల్లో నీటి సరఫరాను నిలిపి వేస్తున్నట్లు పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరా చేస్తామని అధికారులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి వెంటనే పునరుద్దరణ పనులు చేపట్టాలని అధికారులకు అదేశించారు. సంబంధిత వార్డు అమెనిటీస్ సెక్రటరీ ద్వారా ప్రజలకు తెలియజేసి తాత్కాలికంగా నీటి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని అదేశించారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పైన పేర్కొన్న ప్రాంతాలకు నీటి సరఫరాను వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వెళ్లి పైపులైన్ ఓపెన్‌చేసి యుద్దప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. 12వ తేది నుంచి యధావిధిగా పూర్తిస్థాయి నీటి సరఫరాను చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నీరు లేని వార్డులకు వాటర్‌ట్యాంకుల ద్వారా సరఫరా చేయాలని కమిషనర్ అదేశించారు.

## ఎమ్మిగనూరు పట్టణంలో పరిశ్రమం ఏర్పటుచేయాలి



**ఎమ్మిగనూరుక్రైంసెప్టెంబర్10 ప్రభాతవార్త:** దేశంలో పెరుగుతున్న నిరుద్యోగిత కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను యువతీ యువకులు తిప్పి కోట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామన్న పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కెవిపిఎస్ కార్యలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెరుగుతున్న నిరుద్యోగం కేంద్ర ప్రభుత్వ పాత్ర అంశంపై సమావేశాని నిర్వహించారు. సెమినార్‌కు అధ్యక్షత డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడుగా సురేష్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామన్న మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్రంలో ప్రభుత్వలలో ఖాళీగా ఉన్న 14 లక్షల పొస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారుని ఉద్యోగం అడిగితే అరెస్టులు చేస్తూన్నారని కావున్న ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ పారుకును, పత్తికొండలో టమోటా జ్యూస్, ఆదోనిలో ఆయిల్ మిల్లును ఏర్పాటు చేయాలని పరిశ్రమ ఏర్పాటుతో స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలపై ఈనెల 17,18,19న కర్నూలో డివైఎఫ్ఐ 15వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నమని కావున ఈకార్యక్రమాని విజయవంతము చేయాలని యువకులుకు, విద్యార్థులకు తెలియజేశారు, ఈకార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ అద్యక్షుడు రంగప్ప, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుశేఖర్, సిఐటీయు జిల్లా నాయకులు రామాంజినేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు అజిత్, ఎన్‌జి ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాదిర్ భాషా తదితరులు పాల్గోన్నారు.

## శ్రీగిరిలో అలరించిన గాత్రకచ్చేరి



**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్10,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా) శనివారంనాడు ప్రవాస భారతీయుల వాణి వారి బృందం కాలిఫోర్నియా(యు.ఎస్.ఎ) వారిచే గాత్రకచ్చేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం 6 గంటల నుండి సంప్రదాయ నృత్య కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంల వినాయక నిను విన,హే విశ్వనాధ,శివ శివయనరాదా,కాశీకేదారనాధ,తదితర గీతాలను చంద్రకుమారి,శ్రీవాణి తదితరులు అలపించారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తిరంజినిలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## భక్తుల రద్దితో పోటేత్తిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టేంబర్10,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రం శనివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిటకిటలాడాయి.శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. కాగా వరుసగా శ్రీశైలం జలశయం గేట్లను తేరవడంతో భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాల రద్దితో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనాబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.అదే విధంగా గంగమ్మ తల్లిని సైతం తమ దైవంగా బావిస్తూ మల్లన్న దర్శనం చెసుకుంటు భక్తులు పనితులౌవుతున్నారు.

## అక్టోబరు 1 నుండి ఎగ్జిబిషన్ అండ్ సేల్



**పత్తికొండ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో అక్టోబరు 1వ తేదీ నుండి 4వ తేదీవరకు ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ నిర్వహిస్తున్నట్లు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థలో కుట్టు నేర్చుకున్న మహిళలు వారి నైపుణ్యత ప్రదర్శించి కుట్టిన దుస్తులను అక్టోబరు 1నుండి 4వ తేదీ వరకు అమ్మవారి శాల పక్కన కళ్యాణ మండపంలో ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ నిర్వహించబడునని ఇది మహిళా సాధికారతకు వేస్తున్న పెద్దపీఠ అన్నారు. పోచిమిరెడ్డి సేవాదళ్ అక్క,చెల్లెమ్మలకు ఎప్పుడు వెన్నంటి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కుటిర నిర్మాణ పథకానికి విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టేంబర్10,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో భక్తుల వసతి సౌకర్యార్ధం దేవస్థానం కుటీర నిర్మాణం పథకం క్రింద దేవస్థానం నిర్మిస్తున్న గణేష్ సదనములోని రెండవ అంతస్తు నందు ఒక గది(2వ అంతస్తు బ్లాక్-సి,డీలక్స్)నిర్మాణానికి శనివారంనాడు గుంటూరు జిల్లా,తాడేపల్లికి చేందిన జి.సాంబశివరావు ఇందుకు సంబందించిన విరాళము మొత్తము రూ.15,00,000/-ల చెక్కును సహాయ కమీషనర్ హెచ్.జి.వెంకటేష్‌కు ఈ సందర్భంగా వారికి స్వామివారి శేషవస్త్రం,ప్రసాదాలు అందజేసారు.

## 14న పగిడ్యాలలో మండల సర్వసభ్యసమావేశము

**పగిడ్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** పగిడ్యాల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశభవనంలో 14వతేదీన ఉదయం 11గంటలకు మండల సాధారణ సర్వసభ్యసమావేశము నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి.వి.రమణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి.వి రమణ మాట్లాడుతూ మండల సర్వసభ్యసమావేశానికి జెడ్పీటిసి సభ్యులు, కో-అప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులు హాజరుకావాలన్నారు. అధికారులు అశాఖకు సంబంధించిన, అమలులోఉన్న ప్రభుత్వ పథకాలపై క్లుప్తంగా తమ ప్రగతి నివేదికలను 6కాపీలను ముందుగా మండల పరిషత్ కార్యాలయం నందు అందజేయాలన్నారు. సమావేశానికి హజరుకాని అధికారుల జాభితాను తదుపరి చర్యనిమిత్తం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందనీ ఎంపిడిఓ బి.వి.రమణ తెలిపారు.

## కెఈ కుటుంబం హత్యా రాజకీయాలు ప్రోత్సహించదు..



**మద్దికెర,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఉప ముఖ్యమంత్రి కెఈ క్రిష్ణమూర్తి కుటుంబం ఎప్పటికీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని తాలుక తెలుగు యువత అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్,మండల తెలుగుయువత అధ్యక్షులు నేసర ఉదయ్‌కుమార్,ఉపాధ్యక్షుడు మూలింటి రాముడులు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ అధికార పార్టీ వారు కెఈ కుటుంబంపై ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇతరులపై ఆరోపణల చేసే కన్నా పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం చేపడుతున్న గడప గడపలో ప్రజలు ఎన్నో సమస్యలు చెబుతున్నారని ముందు వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీ మాత అనుగ్రహం ఉంటే



చౌడేశ్వరీ మాతకు పూజలు చేస్తున్న బిసి ఇందిరమ్మ

## సకల సౌబాగ్యాలు ప్రాప్తము

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** మానవులకు ఎంతో అంగబలం అర్ధబలం ఉన్న దేవతల అనుగ్రహము ఉంటే సకల సౌబాగ్యాలు కలుగుతాయని బిసి ఇందిరమ్మ అన్నారు .కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో మహాలయ పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారము అర్ద రాత్రి జ్యోతులు నిర్వహించారు. జ్యోతులను వెలిగించిన అనంతరము చౌడైశ్వరీ మాతను అలయం కూర్చోబెట్టగా కులాలకు అతీతంగా అమ్మవారికి పూజలు చేశారు. ఈ ఉత్సావాలకు బనగానపల్లె మాజీ యంయల్ఏ సతీమణి బిసి ఇందిరమ్మ పాల్గొని అమ్మవారి సని ్నదిలో పూజలు చేశారు.ఈసందర్భముగా అమె మాట్లాడుతూ మానవులుమైన మనకు ముక్కోటి దేవతల అనుగ్రహము అవసరమని చెప్పారు. ఇక్కడ ఉన్న చౌడేశ్వరీ మాత అనుగ్రహము ఉంటే గ్రామంలో పైరుపక్షాదులు సబీక్షముగా ఉంటాయని చెప్పారు.

## మాధవరంలో మరో డెంగ్యూ కేసు నమోదు



జ్వరంతో ఆసుపత్రిలో చేరిన రాజోళి ఈరమ్మ

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో శనివారం మరో డెంగ్యూ కేసు నమోదయ్యింది.గత మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఈడిగ అనిల్ కుమారుడు త్రిలోక్,కుమార్తె ఉమకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు గుర్తించారు.అదేవిధంగా గ్రామానికి చెందిన రాజోళి ఈరమ్మ అనే మహిళకు తీవ్ర ంగా జ్వరం రావడంతో రాయచూరులోని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్ళారు.వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఈరమ్మకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు గుర్తించారు.గ్రామంలో పారిశుద్య లోపమే డెంగ్యూ వ్యాధికి కారణమని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ ప్రజలు అనారోగ్యాలకు గురికా కుండా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బైక్‌పై ప్రయాణిస్తు గుండెపోటుతో మృతి



**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దదేవులాపురం గ్రామ సమీపంలో వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి ఈడిగే నాగశివుడు (39) అనారోగ్యంతో వెలుగోడు ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స తీసుకొని మెరుగైన వైద్యం కోసం నంద్యాల పట్టణానికి తన స్నేహితుని బైక్‌పై ప్రయాణిసు ్తు పెద్దదేవులాపురం గ్రామ సమీపంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న భార్య, కుమారుడు బోరున విలపించారు. మృతుడు నాగశివుడు కూలీపనిచేసు కుంటూ జీవనం సాగించేవారు. మృతదేహాన్ని తీసుకుపోవ డానికి ఏవరు సహసం చేయకపోవడంతో దేవులాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలశంకర్‌రెడ్డి కుమారుడు విష్ణువర్ధ న్‌రెడ్డి తమ ట్రాక్టర్‌లో మృతదేహాన్ని గుంతకందాల గ్రామానికి చేర్చి మానవత్వం చాటారు. విష్ణువర్ధన్‌రెడ్డిని పలువురు అభినందించారు.

## నందికొట్కూరు పట్టణ సి.ఐ.గా విజయభాస్కర్ నియామకం



**నందికొట్కూరు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణ సి.ఐ.గా విజయభాస్కర్ శనివారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఓబులేష్ బదిలికావడంతో ఆయన స్థానంలో కర్నూలు ఇంటల్‌జెన్స్ విభాగంలో పనిచేస్తున్న విజయభాస్కర్ ఇక్కడికి బదిలిపై వచ్చారు. వరుసగా సి.ఐ.లు బదిలీలు కావడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇక్కడ ఎక్కువ కాలం పనిచేసిన నాగరాజరావు మడకశిరకు బదిలి అయ్యారు. ఆయన స్థానంలో సునీల్‌కుమార్ భాధ్యతలు చేపట్టి నెల గడవక ముందే బదిలి కాగా అనంతరం రైల్వే సి.ఐ.గా ఉన్న ఓబులేషు భాధ్యతలు చేపట్టి 10 రోజులు కాక ముందే బదిలి అయ్యారని ఆయన స్థానంలో అర్బన్ సి.ఐ.గా విజయభాస్కర్ నియామకం అయ్యారు.

## భారీ వర్షానికి రోడ్లు అన్ని జలమయం

**వెలుగోడు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెలుగోడులో శనివారం మధ్యాహ్నం నుండి కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లు అన్ని జలమయం కాగా లోతట్టు ప్రాంతాలన్ని నీట మునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు ఇళ్ళకే పరిమితమయ్యారు.

## ప్రమాదంలో వ్యక్తి మృతి

**వెలుగోడు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి బైక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందాడని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. అతను ఎవరన్నది తెలియదని కావున పోటీలోని వ్యక్తిని ఎవరైన గుర్తిస్తే వెలుగోడు ఫోన్.9121101183, ఆత్మకూరు సి.ఐ. 9121101181కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.



## హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

**ఓర్వకల్లు,సెప్టెంబర్10,ప్రభాతవార్త;** హిందూ ధర్మ పరిరక్షకోరకు ప్రతిఒక్కరు భాద్యత తీసుకోవాలని టీటీడి ధర్మకర్తల మండలి సభ్యులు,ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.శనివారం కనమడకలగ్రామం హరిజనవాడ కాలనీలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికిసమరత సేవా ఫౌండేషన్ రాష్ట్రప్రముఖ్ శివరామకృష్ణ,ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీటీడీ దేవస్థానం,శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సనాతన హిందూ ధర్మాన్నిప్రచారం చేయటానికిరాష్ట్రవ్యాప్తంగా1334 దేవాలయాల నిర్మాణాలు చేదుతున్నారని,అందులో భాగంగాకనమడకల గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి భూమిపూజ చేశామన్నారు.శివరామకృష్ణ మాట్లాడుతూ దేవాలయం నిర్మాణం అనంతరం గుడిలోనిరంతరం భగవంతుని కార్యక్రమాలు,భజనలు జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ మిదివేముల ప్రభాకర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ పెద్దకాశీం,జెడ్పీటిసి రంగనాథ్‌గౌడ్,ఎంపీపీ తిప్పన్నసమరత సేవా ఫౌండేషన్ ప్రచారక్ బి,నాగరాజు,సోమశేఖర్‌రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

– ఆత్మహత్యల నివారణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత




విద్యార్థులతో ఆత్మహత్యల నివారణ ప్రతిజ్ఞ చేస్తున్న ఐఎంఎ రాష్ట్ర ప్రసిడెంట్

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని ప్రముఖ వైద్యులు, మానసిక డాక్టర్లు, ఎన్‌జిఓల అధ్వర్యంలో శనివారం ఆత్మహత్యల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డా.అరిఫా అధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర ఐఎంఎ ప్రసిడెంట్ ఎలెక్టు డా.రవికృష్ణ, రావూస్ కళాశాల డైరెక్టర్ ఎంబి అప్పారావు, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్ అధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు, ఎన్‌జిఓలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిఎస్ఆర్ ఆసుపత్రి అధ్వర్యంలో నంద్యాల క్రిటికల్ కేర్‌సెంటర్ రావూస్, న్యూక్లియస్ కళాశాల సహకారంతో స్థానిక పద్మావతినగర్‌లో ఉన్న జిఎస్ఆర్ అస్పుత్రి నుంచి శ్రీనివాసనగర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిగా పాల్గొన్న జిలా ్ల ఎస్పీ మాట్లాడారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిస్కారం కాదని సమస్యలను ధీటుగా ఎదుర్కొని జీవించడమే మనిషికర్తవ్యమని పేర్కొన్నారు. ఏవరైనా సమస్యల్లో ఉండి మానసికంగా కుంగిపోతున్నప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో ఆత్మహత్యల నివారణకు కీలకపాత్ర వహిస్తుందన్నారు. ఆత్మహత్యల నివారణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ముఖ ్యంగా విద్యార్థుల్లో, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి సమస్యలను ఎదుర్కొనే మనస్థత్వాన్ని పెంపొందించడం అవసరమన్నారు. ఒత్తిడి కారణంగా ఏటా దాదాపు లక్షల మంది బలవర్మణానికి బలవుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు, యువతకు ఆత్మహత్య శరణ్యం కాదనే విషయాన్ని చిన్నతనం నుంచే ప్రాథమికస్థాయి విద్యాభ్యాసం నుంచే మనోధైర్యం, మనోనిబ్బరం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ర్యాలీ ముగింపులో విద్యార్థులచే ఆత్మహత్యల నివారణ ప్రతిజ్ఞను ఐఎంఎ రా ష్ట్ర ప్రసిడెంట్ డా.రవికృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో డా.హరినాథ్‌రెడ్డి, డా.మధుసూధన్‌రావు, డా.సహదేవుడు, రోటరీక్లబ్ అధ్యక్షులు డా.అనిల్‌కుమార్, ఐఎంఎ రాష్ట్ర సభ్యులు డా.విజయభాస్కర్‌రెడ్డి, జిఎస్ఆర్ అసుపత్రి వైద్యులు డా.నాగసుమంత్‌రెడ్డి, డా.మహమ్మద్ రఫీ, డా.సునీల్‌కుమార్‌రెడ్డి, డా.రాధిక, సీనియర్ వైద్యులు డా.రాజశేఖర్, చంద్రమోహన్, కూర ప్రసాద్, ఎన్‌సి మోహన్‌రెడ్డి, కశెట్టి చంద్రశేఖర్, భవనాశి నాగమహేష్, నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య, పలువురు వైద్యులు, స్వచ్ఛ సంస్థ వారు, కళాశాల వారు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీ గెలుపుతో పార్టీ పూర్వ వైభవం రావాలి : బివి జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలనతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నారని వైసీపి పాలనతో రాష్ట్రం ప్రశాంతముగా లేదని ఇప్పదు జరిగబోయే రాయలసీమ పట్టభద్రలో టీడీపి గెలుపుతో రా ష్ట్రంలో వైసీపి పార్టీ పరుగులు తీయాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానికి మాజీ శాసనసభ్యులు స్వగృహం నందు పట్టభ ద్రల భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిదిగా జిల్లా టీడీపి పార్లమెంట్ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వైసీపి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగులకు పట్టభద్రలకు,నిరుద్యోగులకు ఇచ్చిన హిమిలు అమలు చేయకుండా చేసిన మోసాన్ని ప్రతి ఒక్క పట్టభద్రలుకు వివరించారు. అందువల్ల టీడీపి తరపున పోటీ చేయుచున్న శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారిని అంఖడ మోజార్టితో గెలిపించాలని వారు కోరారు. ఈసమావేశంలో టీడీపి జాతియ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, నారా భువనేశ్వరి పెళ్లిరోజు సందర్బంగా కేక్ కట్ట చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసి సెల్ నాయకులు రామకృష్ణ, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జెండా రాష్ట్రం మొత్తం



సమావేశంలో మాట్లాడతున్న మాజీ శాసనసభ్యులు

## చెట్లకు తిరిగి ప్రాణం పోసే పరిశోధన

- అసిస్టెంట్ పెల్వకల్లరిస్తు



ట్రీ రీప్లాంటేషన్ ద్వారా బతికిన వేప చెట్టును పరిశీలిస్తున్న అధికారులు

**రోళ్ళపాడు(మిడుతూరు) సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** ట్రీ రీప్లాంటేషన్‌ద్వారా చెట్లకు తిరిగి ప్రాణం పోసే పరిశోధనలు జరుగుతున్నాయని, అది విజయవంతమైతే చెట్లకు పునర్జన్మ లాంటిదని అసిస్టెంట్ సెల్వకల్బరిస్తు శివరామరావు అన్నారు. మండలంలోని రోళ్ళపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్ర పరిధిలో సోలార్ కంపెనీ గ్రీన్‌గో సహాయ ఆర్థిక సహాకారంతో మొట్ట మొదటిసారిగా జరిగిన ట్రీ రీప్లాంటేషన్ ద్వారా మరోసారి ప్రాణం పోసుకున్న చెట్లను రాజమండ్రికి చెందిన అటవిశాఖ అధికారి అసిస్టెంట్ సెల్వకల్బరిస్తు శనివారం పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు రహదారుల విస్తరణలో ఇతర అభివృద్ది పనులలో 30 నుండి వంద సంవత్సరాల వయస్సువున్న చెట్లను మన అభివృద్ది కోసం తొలగించాల్సి వస్తుందన్నారు. కాగా చెట్లను ఎలాగైనా బతికించాలనే సంకల్పంతో అటవీశాఖ పరిశోధన పరిశోధన చేస్తుందన్నారు. అయితే రోళ్ళపాడు కేంద్రంలో 53 వేప చెట్లను రీ ప్లాంటేషన్ చేయగా 33 చెట్లు తిరిగి ప్రాణం పోసుకొని పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. తిరుమలలో కూడ పలు నిర్మాణాలలో భాగంగా చెట్లను తొలగించి ఇతర ప్రాంతాలలో రీ ప్లాంటేషన్ ద్వారా బతికించ కలుగున్నామన్నారు. భవిషత్తులో ఏ చెట్టు ప్రాణం పోకుండా రెండు నెలల్లో బతికించే విధంగా అటవీశాఖ ఇతర ప్రాంతాలలో ఈ పద్దతి ప్రవేశ పెట్టడానికి ఇక్కడ ఏదైనా లోటుపాట్లును గుర్తించడానికి ఈ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ.దొరస్వామి, డి.ఆర్.ఓ.తాహీర్,ఎఫ్.బి.ఓ.రవికుమార్, మ్యూజియం అధికారి వాసు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడప కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన

- ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



15 గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు మున్సిపాలిటి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన వస్తుందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. అర్హులైె ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని గత ప్రభుత్వం చేయనివిధంగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారని ఎమె ్మల్యే హాఫీజ్‌ఖాన్ తెలిపారు. వీధుల్లో ఉన్న సమస్యలు అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడ తెలుసకొని పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా డ్రైనేజి, రోడ్ల ఇబ్బంది పలుచోట్ల ఎన్నో సంవత ్సరాలుగా కరెంటు తీగల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలియజేశారన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తు అబ్దిదారులకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిని తెలుపుతూ సంక్షేమ పథకాలు ఎన్ని రూపాల్లో ప్రభుత్వం ప్రజలకు బాసటగా నిలుస్తుందో వారికి వివరించారు. కార్యక్రమంలో 15వ వార్డు పార్టీ నాయకులు కేదార్‌నాథ్, కో-అప్సన్‌మెంబర్ శ్రీరాములు, వెంకటేశ్వరమ్మ, సుగుణ, వాని వరలక్ష్మీ ్మ, రాధ, నాగమణి, సురేఖ, అదిశేషు, వసంత్, జస్వంత్, పూర్ణిమ, సచివాలయ సిబ ్బంది, వాలంటీర్లు, మున్సిపాలిటి సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు ప్రజల దరికి చేర్చడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



యాదరాళ్లలో సంక్షేమపథకాలను వివరిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే

**వెల్దుర్తి,సెప్టెంబర్10,ప్రభా తవార్త :** సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేర్చడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని రత్నాపల్లి గ్రామపంచాయతీలోని మజారా గ్రామమైన యాదరాళ్లలో శనివారం గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి వైకాపా నాయకులతో కలిసి హాజరయ్యారు.ఆమెకు గ్రామవైకాపా నాయకు లు క్రిష్ణ పూలు,బాణసంచా కాలుస్తూ స్వాగతం పలికారు.గ్రామంలోని ప్రతి గడ పకు ఆమె తిరుగుతూ ప్రజాసంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు.అమ్మఒ డి, జగనన్న చేయూత,జగనన్న చేదోడు,జగనన్న విద్యాదీవెన,వైఎస్సార్ రైతుభరోసా వంటి ఎన్నో పథకాలు సచివాలయం అధికారులు, వాలంటరీ వ్యవస్థ ద్వార నిబంధనల మేరకు అన్నివర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నారన్నారు. నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతి హామీని అమలుపరుస్తూ ఇంకా కొత్త పథకాలను సైతం అమలు పరుస్తున్నారన్నారు.రైతులకు,మహిళలకు,విద్యార్థులకు,యువతకు ఉపయోగపడే పథకాలన్నీ అమలు చేస్తున్న ఘనత జగనన్నదే నన్నారు.వృద్దులైతే జగనన్న మా పెద్దకొడుకని ఎమ్మెల్యేతో అన్నారు.తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉందంటే అది జగనన్న మాకు అందిస్తున్న పథ కాల వల్లే సాధ్యమవుతుందని మహిళలు ఎమ్మెల్యేతో అన్నారు.గ్రామంలోని కొన్ని కాలనీలకు రోడ్లు, మురికికాల్వలు కావాలని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించుకోగా త్వరలో వేయిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి.రాజేశ్వరి,ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసరావు,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి సుంకన్న,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,రత్నాపల్లి బి.వి.రమణారెడ్డి,బి.వి.భాస్కర్‌రెడ్డి,రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,యాదరాళ్ల క్రిష్ణ,మల్లికార్జున,సుధాకర్,వెంకటనాయుడు,శ్రీరాములు,ఐడియా శివ,హఫీజ్,ఏపిఓ రాజునాయక్,విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**ఆదోని రూరల్,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** తీవ్ర మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. పెద్దతుంబళం గ్రామానికి చెందిన వీరేష్ అదే గ్రామానికి చెందిన ఒక మొబైల్ షాపు నిర్వాహకుడు మొబైల్ దొంగతనం జరిగిందని నీవే దొంగిలించావని వీరేష్‌ను గత మూడురోజులుగా వేధిస్తూ గొడవ చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల సమీపంలో శనివారం వేకువజామున చింతచెట్టుకు ఉచి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరివేసుకోవడానికి అసలు కారణాలు ఏంటో పెద్దతుంబళం పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. మృతుడి భార్య అంజినమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

## బైరెడ్డి రాజశేఖరెడ్డి సైన్యం ఆర్థిక సహాయం

**పగిడ్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో గుండెపోటుతో బోయ బాలీశ్వరుడు భార్య బోయ తిరుపతమ్మ (56) శుక్రవారం మృతి చెందింది. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ బిజెపి నాయకులు బైరెడ్డి రాజశేఖరెడ్డి సైన్యం శనివారం మృతురాలి కుటుంబాన్ని ఓదార్చి తిరుపతమ్మ భర్త బోయ బాలీశ్వరుడుకి బైరెడ్డి రాజశేఖరెడ్డి సైన్యం రూ. 5,000లు అర్థికసహాయం అందించారు. బైరెడ్డి రాజశేఖరెడ్డి బాలీశ్వరుడి కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకోవడం జరుగుతుందనీ బైరెడ్డి చెప్పారనీ బైరెడ్డి రాజశేఖరెడ్డి సైన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు బిజెపి ఇన్‌చార్జ్ కొండెపోగు చిన్న సుంకన్న, బిజెపి జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ కరీంభాష, తెలుగు దుబ్బన్న, నందికొట్కూరు డాక్టర్ శబరమ్మ సైన్యం అధ్యక్షులు నాగన్న, సోల్మాన్‌రాజు, బొందిలి, బొల్లారం స్వాములు, బోయ రంగడు, కార్పెంటర్ శ్రీరాములు, చక్రపాణి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కళారంగం పెద్ద దిక్కుకోల్పోయింది

-గురుస్వామి లేనిలోటు కళారంగానికి తీరనిలోటు



మిటికిరి గురుస్వామికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** హీరో మహేష్‌బాబు మహర్షి సినిమాలో రైతు పాత్రలో జీవించి మెప్పించిన సీనియర్ నటుడు రంగస్థల కళాకారుడు, మిటికిరి గురుస్వామి అస్తమించడం కళారంగానికి తీరనిలోటని తెలుగుదేశం సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు హనుమంతరావు చౌదరి అన్నారు. మిటికిరి గురుస్వామి భౌతి కకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గురుస్వామి వెల్దుర్తి గ్రామంలో జన్మించి బిఎస్ఎన్ఎల్ ఉదో ్యగం నిర్వహిస్తు అనేక నాటకాలు ప్రదర్శించారని గుర్తుచేసుకున్నారు. ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలనే సామెతను అచరించి కళాకారులందరికి అదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. కళారంగంపై మక్కువతో ఎనో ్నసినిమాల్లో నటించి పాత్రలకు వన్నెతెచ్చారని గురుస్వామి బాల్యస్నేహితుడు, సీనియర్ జర్నలిస్టు బురానుద్దీన్ పేర్కొన్నారు. నాటకరంగానికి వెంకటనర్సు నాయుడు ఎంతో పేరుప్రఖ్యాతులు తీసుకువస్తే మిటికిరి గురుస్వామి కళాకారుడిగా, నటుడిగా ప్రదర్శనలు ఇవ్వడంతో సీనిరంగానికి, జిల్లాకు పేరుతేవాలన్న కలను సాకారం చేసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో రంగస్థల కళాకారులు పార్టుఫిల్మిం డైరెక్టర్ మీనాక్షిరెడ్డి, సూర్య విజన్ డైరెక్టర్ మల్లిఖార్జున, గురుస్వామి సమకాలికుడు, సీనియర్ కళాకారుడు కృష్ణాపురం మద్దయ్య, కలుగోట్ల మద్దయ్య, కళాకారులు, సీని అభిమానులు, బంధువులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని మృతి



మృతిచెందిన విద్యార్థి మేఘన

**నంద్యాల,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని ఆళ్ల గడ్డ శ్రీబాలయోగి గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యా ర్థి మేఘన మృతిచెందారు. ఉదయం నిద్రలేవగానే బయటకు రావడంతో స్పృహతప్పి పడిపోయారు. హుటాహు టిన ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మాజీ మంత్రి అఖీల ప్రియ గురుకుల పాఠశాల అకస్మిక తనిఖీః గురుకుల పాఠశాలలో మృతిచెందిన మేఘన మృతదేహానికి మాజీ మంత్రి అఖీల ప్రియ నివాళ్లు అర్పించారు. పడకండ్ల పరిధిలో ఉన్న గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీచేశారు. ఆప్రాంత మంతా చెత్తాచెదారంతో నిండిఉండడం గమనించారు. విద్యార్థులే బకెట్‌లతో నీరు తెచ్చుకోవడం ఆమె కంట పడింది. అక్కడున ్న విద్యార్థుల నడి గి మేఘన మృతికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రుచికరమైన భోజనం పెడుతున్నారా అంటూ ప్రశ ్నించారు. తరగతి గదుల్లోకెళ్లి ఉపాధ్యాయ పాత్ర పోషించారు.పాఠశాలలో పనిచేసే సిబ్బంది విద్యార్థు ల పట్ల ప్రేమతో చూడాలని వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసేబాధ్యతగురుకులపాఠశాలలోనిసిబ్బందిదేఅంటూ పేర్కొన్నారు.

## మేము ఎవరి భూమిని కబ్జా చేయలేదు

– మా భూమి ఆరు ఎకరాలకు కంచె వేసుకున్నాం



మాట్లాడుతున్న లియాకర్, యూనుస్‌లు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** మేము ఎవరి భూమిని కబ్జా చేయలేదని, మా సొంత భూమి సర్వేనం. 69ఏలో ఉన్న ఆరు ఎకరాల భూమికి చుట్టుపక్కల భద్రత ఏర్పాటు చేసుకున్నామని, ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీకి చెందిన పొలం బాధితులు లియాకర్‌బాషా, కుమారుడు యూనుష్‌లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రాజశ్రీ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రముఖ న్యాయవాది ఇచ్చిన ప్రకటనలు అవాస్తవమన్నారు. మేము మాతాత ముత్తాల ఆస్తి, గనుక భద్రత ఏర్పాటు చేసుకున్నామన్నారు. గతంలో 1912 నుంచి మా అవ్వ ఖాజాబీ ఆధీనంలో ఉండేదని, దానిని కాలానుగుణంగా మా అవసరాలకు అనుగుణంగా అమ్మకం చేస్తే, ప్రస్తుతానికి మాకు 69ఏ సర్వేనంలో ఆరు ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గానీ, అతని కుమారుడుగానీ జోక్యం లేదన్నారు. మా సొంత భూమికి మేము భద్రతను చేస్తే కబ్జా అని ఎలా అంటారన్నారు. మీకు దమ్ముంటే మా భూమి, మీ భూమి సర్వే చేయడానికి మేము సిద్దంగా ఉన్నామని బాధితులు పేర్కొన్నారు. నిజానిజాలు తెలిసి మాట్లాడితే మంచిదని బాధితులు పేర్కొన్నారు.

## బావపై బామ్మర్ది దాడి..!



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాజా హుసైన్

**ఆదోని,సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామానికి చెందిన ఖాజా హుసైన్‌పై బామ్మర్ది షేక్షావలి దాడి చేసినట్లు స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాజా హుసైన్ శనివారం విలేకర్లకు తెలిపారు. దాడికి గల కారణాలు వివరించారు. తను కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నానని పక్కనే బామ్మర్ది షేక్షావలి ఇల్లు కూడ ఉందన్నారు. జాయింట్ గోడ పట్టుకోవడానికి షేక్షావలి అంగీకరించకపోవడంతో అతడి స్థలం వదిలి తన స్థలంలోనే పునాది కట్టుకున్నట్లు తెలిపారు. అయితే ఇల్లు ప్రారంభించిన మొదటి రోజు నుండి ఏదోవిధంగా బెదిరింపులకు పాల్పడుతూ నీ అంతు చూస్తానని..చంపుతానని.. హెచ్చరిస్తున్నాడని తెలిపారు. మూడురోజుల కింద ఇంటి వద్ద నిలబడిన తనపై ఎలాంటి కారణం లేకుండ దాడి చేసి చొక్కాపట్టి కిందపడేసి మర్మవయవాలపై తన్నాడని అలాగే రొమ్ముపై కంటిపై పిడి గుద్దులు గుద్దాడన్నారు. దెబ్బలకు స్పృహ తప్పి పడిపోయానని చికిత ్స కోసం ఆదోని ప్రైవేటు ఆసుపత్రికి రాగా అప్పటికి కూడ చంపుతానని బెదిరించడంతో మళ్లీ ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అయ్యానని వాపోయాడు. తన బామ్మర్ది షేక్షావలి నుండి తనకు ప్రాణహాని ఉందని పోలీసులు అతడి నుండి రక్షణ కల్పించాలని ఖాజా హుసైన్ కోరారు.

## ఎపి గురుకులం ఉర్దూకళాశాల ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ

**పగిడ్యాల, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** కర్నూలు చెన్నమ్మ సర్కిల్ నందు ఎపి గురుకులం ఉర్దూబాలుర కళాశాల నందు ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పగిడ్యాల మండల విద్యాధికారి సుభాన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ఎంపిసి గ్రూపులో 9 సీట్లు, బైపిసి గ్రూపులో 15 సీట్లు, సిఇసి గ్రూపులో 18 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కళాశాలలో అంగ్లమాధ్యంలో బోధన జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన కౌన్సిలింగ్ 12 వతేదిన ఎపి గురుకులం పాఠశాల (ఉర్దూబాలుర) సంతోష్‌నగర్ నందు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అశక్తిగల మైనార్టీ విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సిలింగ్‌కు హజరై కళాశాల నందు అడ్మిషన్ పొందగలరన్నారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ యూనఫ్ హుస్సేన్ సెల్ నంబరు 9110524485 ఫోన్‌చేసి ఇతర వివరాలకు సంప్రదించాలనీ మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు.